పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి

జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని జిల్లా పరిషత్ చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు బుధవారం మండలంలోని లచ్చంపేట గ్రామంలో ఉపాధి హామీ నిధులు 43 లక్షల అరవై వేలు సచివాలయ భవనం, 23 లక్షల 94 వేల తో రైతు భరోసా కేంద్రం నిర్మించిన భవనాలను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు అనేక రకాల సంక్షేమ పథకాల అమలు చేసి వారి వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదు జమ చేయడం ముఖ్య మంత్రి ఘనత చాటుకున్నారని అన్నారు అలాగే రైతులకు అందుబాటులో ఉండే విధంగా విత్తనాలు , ఎరువులు నిలవ ఉంచి ఇబ్బంది పడకుండా నేరుగా వారికి అందే విధంగా రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు మరింత చేరువుగా ప్రతి సచివాలయ పరిధిలో ఈ భవనాలు అందుబాటులో నిర్మించడం జరిగిందన్నారు. అమ్మ ఒడి,, మహిళలకు చేయూత తదితర సంక్షేమ పథకాలు ప్రజలు ఇబ్బందులు పడకుండా నేరుగా వారికి అందుతున్నాయి అన్నారు. ఈనెల 1వ తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు అందుకునే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు వాలంటీర్లు ద్వారా పింఛన్లు అందజేస్తున్నారని తెలిపారు ఈ సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని రానున్న ఎన్నికల సమయంలో మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని అందరూ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, రాష్ట్ర కొత్తల వేలం కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, కొత్తవలస ఏఎంసి చైర్మన్ మొక్కల కస్తూరి, ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జడ్పిటిసి సభ్యురాలు తూర్పాటి వరలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ, ఎండిఓ కే రూపేష్, తహసీల్దార్ టీ కళ్యాణ చక్రవర్తి, ఎంపీటీసీ సభ్యుడు భూమిరెడ్డి స్వామి నాయుడు, మాజీ సర్పంచ్ భూమిరెడ్డి మహేశ్వరి, పార్టీ నాయకులు భూమిరెడ్డి రామారావు తదితరులు పాల్గొన్నారు.

యువగళం లో జన సునామి

కార్యకర్తల్లో నూతన ఉత్సాహం

రాబోయేది టిడిపి, జనసేన ప్రభుత్వమే : కార్యకర్తలు

విశాలాంధ్ర-భోగాపురం : యువగళానికి జన చైతన్యం తోడై పోలిపల్లి లో జన సునామి సృష్టించింది. భోగాపురం మండలం పోలిపల్లి లో జరిగిన యువగళం నవశకం సభకు అశేషంగా జనం తరలి వచ్చారు. ఈ సభ ద్వారా తెలుగుదేశం, జనసేన కార్యకర్తలలో నూతన ఉత్సాహం తొణికిసలాడింది. సభ జరుగుతున్న భూమాత లేఔట్కి జనంతో కిక్కిరిసింది. మా తెలుగు తల్లికి గీతాలాపనతో యువగళం సభకు శ్రీకారం చుట్టారు. ఉదయం 9 గంటల నుండే జనం సభ ప్రాంగణానికి భారీగా చేరుకున్నారు. భారీగా ఏర్పాటు చేసిన సభ వేదికపై టిడిపి,జనసేన నాయకులు తమ ప్రసంగాలలో ప్రభుత్వం అరాచక పాలనను తూర్పారబట్టారు. సాయంత్రం 5.30 గంటలకు నారా లోకేష్ 6 గంటల సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బాలకృష్ణ సభా ప్రాంగణానికి చేరుకొన్నారు. చంద్రబాబు,పవన్ కళ్యాణ్, లోకేష్ బాలకృష్ణ తదితర ముఖ్య నేతలు మాట్లాడక ముందే సభా ప్రాగణంలో చోటు లేక చాల మంది వెనుతిరిగారు. ప్రముఖ కథానాయకుడు నందమూరి బాలకృష్ణ దాదాపు గంట సేపు ట్రాఫిక్ లో ఇరుక్కుపోయారు.సవరవిల్లి నుండి పోలిపల్లికి రావడానికి బాలకృష్ణ వాహన శ్రేణికి సుమారు గంట సేపు పట్టింది. సభ ప్రాంగణం నుంచి సవరవిల్లి వరకు అలాగే రాజపులోవ వరకు ట్రాఫిక్ ఆగిపోయి, ప్రయాణీకులు, సభకు వచ్చిన అభిమానులు నడుచుకొని తమ గమ్యాలకు చేరుకున్నారు. యువగళం జనగళమై ప్రభంజనం సృష్టించింది.

సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్

నూతన భవనాలు ఎమ్మెల్యే శంబంగిచే ప్రారంభం

విశాలాంధ్ర-తెర్లాం: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సచివాలయం,ఆర్బీకే,వెల్నెస్ సెంటర్ ద్వారా ప్రభుత్వ సేవలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. బుధవారం తెర్లాం మండలం సుందరాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం,రైతు భరోసా కేంద్రం,వెల్నెస్ సెంటర్ నూతన భవనాలు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శంబంగి హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి, జడ్పీటీసీ ప్రతినిధి గర్బాపు రామారావు, వైస్ ఎంపీపీ చెపేన సత్యనారాయణ,సర్పంచ్ అద్దంకి దిలీప్ కుమార్,మండల పార్టీ అధ్యక్షుడు తెంటు సత్యం నాయుడు,వైసీపీ నాయకులు బోను అప్పలనాయుడు,అర్జున్ రావు,వివిధ గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దత్తిరాజేరు: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, గ్రంథాలయాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రూ 25 లక్షల విలువ గల శాఖా గ్రంధాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నేటి మేటి సంచికలు, మహనీయులు గాథలు ఎన్నో పుస్తకాలు అందుబాటులో ఉంటా యని, జ్ఞాన సంపదకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి పద్మవతి, శాఖ గ్రంథాలయ అధికారి సాగి శ్రీనివాసరాజు, తహసీల్దార్ రమేష్, ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, ఏఎంసీ చైర్మన్ వేముల ముత్యాల నాయుడు, జడ్పిటిసి సభ్యులు రైతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తి రెడ్డి రమేష్ నాయుడు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు రాపాక కృష్ణార్జున, వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కడుబండి రమేష్ నాయుడు, జిల్లా టెలికం డైరెక్టర్ దత్తి చిరంజీవి, వైసిపి నాయకులు మజ్జి అప్పలనాయుడు, ఎంపీటీసీ సుధారాణి,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ తీరును నిరసిస్తూ అంగన్వాడీలు భిక్షాటన..

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట ఐసీడీఎస్ కార్యాలయం ఎదురుగా దీక్షలు చేస్తున్న అంగన్వాడీలు ప్రభుత్వ తీరును నిరసిస్తూ బుధవారం పట్టణంలోని దేవి జంక్షన్, రెవెన్యూ కార్యాలయం తదితర ప్రాంతాల్లో భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ నేత వి.మాణిక్యం, సిఐటియు నేత శ్యామల, జిల్లా కార్యదర్శి మద్దిల రమణ తదితరులు మాట్లాడతూ అంగన్వాడి వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతుంటే సమస్యను పరిష్కరించ కుండా దానిని జటిలం చేస్తున్న ప్రభుత్వం తీరును తప్పుబట్టారు. మహిళ శిశుసంక్షేమశాఖ కమిషనర్ తాళాలు పగలగొట్టి సెంటర్ల తెరవాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు. సమ్మెలో ఉన్న వర్కర్లందరినీ తొలగిస్తాం కొత్తవారిని పెట్టుకుంటాం అనే వ్యాఖ్యలను ఖండించారు. సమస్యలు పరిష్కరించండి అయ్యా అంటే తొలగిస్తామని అనడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. అంగన్వాడీల చివరి జీతం ఎంత అయితే ఉందో అందులో 50% పెన్షన్ గా ఇవ్వాలి, అలాగే సుప్రీంకోర్టు తీర్పుప్రకారం గ్రాడ్యుటి అమలుచేయాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ప్రజాసంకల్ప యాత్రలోనూ అంగన్వా డీలకు తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానని చెప్పారని గుర్తు చేశారు. మడం తిప్పను మాట మార్చను అని చెప్పిన సీఎం జగనన్న అంగన్వాడీకి ఇచ్చిన మాట తప్పేరా లేదా ఇదేనా మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చడం అని ఎద్దేవాచేశారు. అంగన్వాడీలు అంటే అంత చిన్నచూపు ఎందుకని అంగన్వాడీలను తక్కువ అంచనా వేయడం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది కాదని, ఇప్పటికైనా మా సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు లీడర్ సిఐటియు యూనియన్ డి. శ్యామల, డీ.జయలక్ష్మి, ఏఐటీయూసీ నాయకులు వి.మాణిక్యం, బి.సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఈ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గడప గడపకు మన ప్రభుత్వం

కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఈ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అందజేస్తున్నామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోటలోని 1వ సచివాలయం పరిధిలో 295వ రోజు శ్రీనివాస కాలనీలో 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం' బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే కడుబండి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే వైఎస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీలు, నాయకులను ప్రసన్నం చేసుకుంటేనే సంక్షేమ పథకాలు అందేవన్నారు. ఇప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో అర్హతే ప్రామాణికంగా అందరికీ పథకాలు అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. అనంతరం శ్రీనివాసకాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత వైఎస్సార్సీపీ ప్రభుత్వపాలన, గత టీడీపీ ప్రభుత్వ పాలన వ్యత్యాసాలను గుర్తించాలన్నారు. సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అట్టడుగు స్థాయిలో ప్రతి ఒక్క పౌరునికి నేరుగా చేర్చే ప్రతినిధిగా భాగం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి గడపను సందర్శించడం ద్వారా ప్రజల సాధక బాధకాలు క్షేత్రస్థాయిలో తెలుసుకున్నానని, ప్రజల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టబడి ఉందని స్పష్టం చేశారు. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు రావాలంటే మళ్ళీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. కాగా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుని రేషన్ డీలర్ల రాష్ట్ర గౌరవాధ్యక్షులు బుగత వెంకటేశ్వరరావు, శ్రీనివాసకాలనీ మహిళలు, ప్రజలు ఘనంగా సన్మానించి మంగళహారతులు ఇచ్చారు. గడప గడపకు కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు మోపాడ కుమార్, పుణ్యగిరి ట్రస్టు బోర్డు చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ, సీనియర్ నాయకులు కేతా వీరన్న, పెనగంటి జగదీష్, జి.పైడితల్లి, సర్పంచులు కూనిరెడ్డి వెంకటరావు, మంచిన శివకోటి, వార్డు సభ్యులు మజ్జి శేఖర్, యలమంచిలి అప్పారావు, ఎంపీటీసీ కదారి అప్పయ్య, జయశంకర్, మామిడి బుజ్జి, ఎంపీడీవో శేషుబాబు, ఇంచార్జ్ ఈఓ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్వీఎస్ కుమార్ ఏఐటియుసిలో చేరిక

పార్వతీపురం మన్యం జిల్లా ఏఐటియుసి కన్వీనర్ గా కుమార్ ఎన్నిక

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడకముందు పార్వతీపురం కేంద్రంలో సిపిఐ, ఏఐటియుసి ఉద్యమ నిర్మాణంలో పూర్తిస్థాయిలో ఎనలేని సేవలందించి కొన్ని అనివార్య కారణాల రీత్యా వైఎస్ఆర్ పార్టీలోకి వెళ్ళిన ఆర్.వి.ఎస్ కుమార్ బుధవారం ఉదయం కార్మికులు, ఉద్యోగులతో కలిసి మళ్ళీ ఏఐటియుసిలో చేరారు. పార్వతీపురం మన్యంజిల్లాలో ఏఐటియుసి నేతృత్వంలో కార్మిక ఉద్యమాలు మరింతగా బలోపేతం కావాలని ఆకాంక్షతో ఆయన మాతృ సంస్థ సిపిఐ అనుబంధ కార్మిక సంఘం అయిన ఎఐటియుసిలో బుధవారం ఉదయం విశాఖలో ఎఐటియుసి రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్, ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ నేతృత్వంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి, పార్వతీపురం మన్యం జిల్లా ఎఐటియుసి నిర్మాణ బాధ్యులు పడాల రమణ సమక్షంలో చేరారు. ఆర్.వి.ఎస్ కుమార్, అలజంగి కుమారమ్మ, సింహాద్రి దుర్గారావులకు పడాల రమణ కండువాలు వేసి వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆర్.వి.ఎస్ కుమార్ ను పార్వతీపురం మన్యం జిల్లా ఎఐటియుసి కన్వీనర్ గా భాధ్యతలు అప్పగించడం జరిగింది. సింహాద్రి దుర్గారావు, అలజంగి కుమారమ్మ లతో పాటు మరికొంతమందిని జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం అలజంగిలో వేగావతి నది నుండి అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తవ్వి రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్ల ను తహశీల్దార్ డోల రాజేశ్వరరావు ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ చక్రవర్తి గ్రామ రెవెన్యూ అధికారి సుధాకర్ సం యుక్తంగా పట్టుకొని కార్యాలయంకు తరలించారు. ఈ మూడు ట్రాక్టర్లపై ఏపీ వాల్టా చట్టము 2002 ప్రకారము తగుచట్ట పరమైన చర్యలు తీసుకుంటామని విలేకరులు తెలిపారు. ...

అభివృద్ధి పనులకు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి శంకుస్థాపనలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని 23,24 డివిజన్లో 43 లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఆయా డివిజన్ల వైసిపి నాయకులు,కార్యకర్తలు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. శంకుస్థాపనల అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ నగరంలో అనేక ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టామని, మిగిలి ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తూ పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టామని అన్నారు. చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరిస్తూ వాటికి అవసరమైన నిధులను కేటాయిస్తూ పనులు చేపడుతున్నామన్నారు. మరోసారి ప్రజా మద్దతు వైసిపి ప్రభుత్వానికి, జగనన్న పాలనకు ప్రజల నుండి లభించాలని కోరారు. 24వ డివిజన్ కార్పొరేటర్ పిల్లా రాధా భవాని మాట్లాడుతూ డివిజన్లో ఉన్న సమస్యలను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చాలావరకు పరిష్కరించారని అన్నారు. దీంతో డివిజన్ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలు చెప్పిన సమస్యలను పరిష్కరించే దిశగా శంకుస్థాపనలు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేదార్ శెట్టి లక్ష్మణమూర్తి, పిల్లా క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

మక్కువ ప్రధాన రహదారిలో ప్రమాదకర పరిస్థితి ఎన్నాళ్ళు?

విశాలాంధ్ర-మక్కువ : మండలలో కేంద్రంలోని ప్రధాన రహదారి పూర్తి అధ్వాన్నంగా తయారవడంతో వాహన చోదకులకు పాట్లు తప్పడం లేదు. రహదారిపై పడుతూ లేస్తూ వెళ్లడం పరిపాటిగా మారిందని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం మక్కువ గ్రామానికి చెందిన ఓ వృద్ధ పాస్టర్ వాహనంతో రహదారి గోతిలో పడిపోవడంతో ఆ ఫోటో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. దీంతో మండలంలో వాహనచోదకులు ప్రాణాలు అరచేతలోపెట్టుకొని ఇంకెన్నాళ్లీపాట్లు పడాల్సివస్తుందోనని పలువురు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా జనవరిలో శంబర పోలమాంబ అమ్మవారి జాతర ప్రారంభం కావడం అలాగే సంక్రాంతి పండుగ కూడా రావడంతో మరింత రద్దీ పెరిగే ఆస్కారం ఉందని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి రహదారిని బాగుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

డయల్ యువర్ డిపిటీఓ కి వినతుల వెల్లువ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక జిల్లా ప్రజా రవాణాఅధికారి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన డయల్ యువర్ డిపిటిఒ కార్యక్రమానికి ప్రజల నుంచి నుంచి మంచి స్పందన లభించిందని జిల్లా ప్రజా రవాణా అధికారి టీవీఎస్ సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లికోట గ్రామం నుంచి పార్వతీపురం వెళ్ళుటకు కొమరాడ మీదుగా విద్యార్థులకు బస్సు ఏర్పాటుచేయాలని కొమరాడ గ్రామం నుంచి ద్వారపురెడ్డి జనార్దన్ రావు వినతిని తెలియజేశారని, అలాగే సీతానగరం గ్రామం నుంచి రాంబాబు త్రీ స్టాప్ సర్వీస్ బస్సులకు సీతానగరం వద్ద స్టాప్ ఏర్పాటు చేయాలని, అజ్జాడ గ్రామమునకు అదనంగా మధ్యాహ్నం రెండు గంటల ట్రిప్పును ఏర్పాటు చేయాలని కోరగా, పార్వతీపురం నుంచి బలగ వెంకట స్వామి నాయుడు విశాఖపట్నం కి బస్సుల సంఖ్య పెంచాలని పీక్ టైములో బైపాస్ రోడ్డు మీదగా బస్సులు నడపాలని అలాగే గుమ్మలక్ష్మి పురం నుంచి సూర్య ప్రకాష్ పార్వతీపురం నుంచి బత్తిలి వయా గుమ్మలక్ష్మిపురం నకు బస్సు ఏర్పాటు చేయాలని తోటపల్లి హై స్కూల్ నుంచి గిజబ,సింగుపురం వెళ్లే పిల్లలకు సాయంత్రం తోటపల్లిలో బస్సు ఆపాలని తోటపల్లి గ్రామం నుంచి నాయుడు కోరారని, పార్వతీపురం నుంచి ఉదయపురం జి.శివడ గ్రామాలకు బస్సు ఏర్పాటు చేయాలని లగేజీ ఉన్నప్పుడు కొంతమంది ఆర్టీసీ సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారని ఈ విషయం పరిశీలించమని మొండెంకల్ గ్రామం నుంచి తిరుపతిరావు కోరారని, బలిజిపేట నుంచి బొబ్బిలి పట్టణానికి ఉదయం 5:15 నిమిషాల తర్వాత 7 15 నిమిషాల వరకు బస్సు సౌకర్యం లేదని ఆ సమయంలో బస్ సౌకర్యం కల్పించాలని అలాగే బలిజిపేట నుంచి విజయ నగరమునకు బొబ్బిలి మీదుగా బస్సు ఏర్పాటు చేయాలని బలిజిపేట గ్రామం నుంచి ఆనాల రామచంద్రరావు వినతులు అందజేశారన్నారు. ప్రజలనుంచి వచ్చిన వినతులను సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని డిపిటిఓ సుధాకర్ అన్నారు.

సంక్షేమ బాలికల పాఠశాలను ఎంపీడీఓ సందర్శన

విశాలాంధ్ర-పాచిపెంట: మండల కేంద్రంలోని గిరిజన బాలికల సంక్షేమ ఆశ్రమ పాఠశాలను పాచిపెంట ఎంపీడీఓ పున్నప లక్ష్మికాంత్ బుధవారం సందర్శించారు. 10వ తరగతి విద్యార్థులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరీక్షించారు. మంచి విద్యతోనే ఉన్నత శిఖరాలను అందుకోవచ్చని అభిప్రాయపడ్డారు విద్యార్థులు పరీక్షల సమయంలో చదువులో మంచి ప్రమాణాలు పాటించి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనపరిచి మంచి మార్కులు సాధించే దిశగా చదవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.

నేడు జిల్లాకు ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ రాక

విశాలాంధ్ర-పార్వతీపురం: నేడు ఉన్నత విద్య రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ, జిల్లా ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ జె. శ్యామలరావు జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం - 2024లో భాగంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎటువంటి సందేహాలు, సమస్యలున్నా జిల్లా ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ కు తెలియజేయవచ్చని అన్నారు. ఓటరు జాబితాలో క్లైములు, అభ్యంతరాలపై డిసెంబరు 9వ తేదీ వరకు స్వీకరించినవి ఈ నెల 26వ తేదీ నాటికి వాటిని పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముసాయిదా ఓటరు జాబితాపై క్లైములు, అభ్యంతరాలను డిసెంబరు 9వ తేదీ వరకు స్వీకరించడం జరిగిందని, వాటిని డిసెంబరు 26వ తేదీ నాటికి వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. 2024 జనవరి 1న ఓటరు జాబితా తయారుచేసి జనవరి 5వ తేదిన తుది ప్రచురణ చేస్తామన్నారు. ఓటరు జాబితాలో ఓటరుగా నమోదు ఎన్నికల సమయం వరకు అవకాశం ఉంటుందని కావున 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో 42,360 ఫారం - 6, 46,128 ఫారం-7,97,230 ఫారం-8 స్వీకరించడం జరిగిందని, వాటిపై విచారణ .జరిపి డిసెంబరు 26వ తేదీ నాటికి చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. 18 సంవత్స రాలు నిండిన వారిని ఓటర్లుగా చేర్పించుటకుగాను జూనియర్, డిగ్రీ కళాశాలల యందు ప్రత్యేక నమోదు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషను, వివి పాట్ పనితీరు, ఓటు వేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించుటకు జిల్లా ఎన్నికల కార్యాలయం రిటర్నింగ్ అధికారి ప్రధాన కార్యాలయం లేదా రెవెన్యూ సబ్-డివిజన్ అధికారుల వద్ద శాశ్వత సెంటర్లు, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి మొబైల్ ప్రదర్శన వ్యాన్ ఏర్పాటు చేయడం జరిగిందని, మొబైల్ వ్యాన్ షెడ్యూలు ముందుగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయడం జరుగుతుందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు కార్యక్రమంలో ప్రజలను పాల్గొనేలా ప్రోత్సహించాలని జాయింటు కలెక్టరు తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 1,85,718 ఫారాలు స్వీకరించగా, వాటిలో 1,76,638 ఫారాలు పరిష్కరించి ఓటరుజాబితాలో చేర్చడం జరిగిందని, 2,089 ఆమోదం చేయడం జరిగిందని, 4,582 తిరస్కరణకుగురయ్యాయని, 2,410 పరిష్కరించవలసి ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.డి.సి ఆర్. కేశవనాయుడు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. రవికుమార్ , బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి టి. వెంకటరమణ, బిజెపి ప్రతినిధి పి.అప్పారావు, లోక్‌సత్తా పార్టీ ప్రతినిధి ప్రభాకరరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడి కార్యకర్తల, సహాయకుల సమ్మె

విశాలాంధ్ర-సీతానగరం: అంగన్వాడి కేంద్రాల సిబ్బంది డిమాండ్ల పరిష్కారం చేయాలని,తెలంగాణ కన్నా అదనంగా వెయ్యిరూపాయలు పెంచుతామన్న హామీ ను అమలు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని,రాజకీయ వేధింపులాపాలని,సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతూ అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సమ్మె తొమ్మిదోరోజుకు చేరింది.బుదవారం మెయిన్ రోడ్డు వద్ద అన్ని దుకాణాల వద్దకు వెళ్లి భిక్షాటన చేశారు. ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు.అనంతరం వెలుగు కార్యాలయానికి వెళ్లి వెలుగు సిబ్బంది మద్దతు ఇవ్వాలని కోరారు.ఈకార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జి.వెంకటరమణ, సీపీఎం నేత ఈశ్వరరావు, అంగన్వాడి అధ్యక్ష,కార్యదర్శులు వెన్నెల రామలక్ష్మి, మరడ సత్యవతి, లక్ష్మి,సునీత, శైలజ తదితరులు పాల్గొన్నారు. తమ డిమాండ్లను పరిష్కారం చేసేంతవరకు సమ్మె విరమించేది లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరారు.

మక్కువలో అంగన్వాడీల భిక్షాటన

విశాలాంధ్ర-మక్కువ: మండలంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మక్కువలో జరిగిన సమ్మెలో అంగన్వాడీలు భిక్షాటన చేస్తు నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్వా డీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సుశీల, సీతమ్మ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.మన్మధరావు, గిరిజన సంఘం నాయకులు తాడంగి ప్రభాకరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

పెండింగ్లో ఉన్న కాస్మోటిక్ చార్జీలు మెస్ బిల్లులు విడుదల చేయాలి

జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగభూషణం

విశాలాంధ్ర-బెలగాం: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికై ఎఐఎస్ఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలో భాగంగా బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద విద్యార్థులతో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. నాగభూషణం జిల్లా కన్వీనర్ బి. రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి నేను అధికారంలోకి వచ్చినాక విద్యార్థులకు ఏ సమస్యలు రానివ్వనని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థి సమస్యలు గాలికి వదిలేసారని మండిపడ్డారు. ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు పెండింగ్లో ఉన్నాయని అవి తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లులు విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను రూ.1400 నుంచి రూ.1800 కు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ హాస్టళ్లు చాలా పాత పడ్డాయని, కొన్నిచోట్ల కూలిపోవడానికి కూడా ఉన్నాయని, తక్షణమే నూతన భవనాలు ఏర్పాటు చేయాలని, హాస్టళ్ల మరమత్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులకు దోమతెరలు, హాస్టళ్లలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. మెస్ బిల్లులు గత నాలుగు నెలల నుంచి అందక వార్డెన్లు చాలా కష్టాలు పడుతున్నారని తక్షణమే మెస్ బిల్లులు విడుదల చేసి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. జూనియర్, డిగ్రీ కళాశాలల్లో, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర పోస్టులు భర్తీ చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ప్రధానంగా డిమాండ్ చేశారు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ కో-కన్వీనర్ హరికృష్ణ, ఎఐఎస్ఎఫ్ నాయకులు దుర్గాప్రసాద్, పోలినాయుడు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ పరిధిలో గల సీతంపేట, వీరఘట్టం, భామిని ప్రాజెక్ట్‌లలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు ఐటిడిఏ పీవో కల్పనకుమారి బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మూడు ప్రాజెక్టులలో 17 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వగా వీటిలో 16 ఉద్యోగాలకు 44 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాలకొండ ఆర్డీవో లావణ్య, డీఎం హెచ్ వో జగన్నాథం, పార్వతీపురం మన్యం పీడీ ఎం.ఎన్. రాణి, సీడీపీవోలు, పి రంగలక్ష్మి, సూపర్ వైజర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

భిక్షాటనతో నిరసన తెలిపిన అంగన్వాడీలు

విశాలాంధ్ర-కురుపాం: దీర్ఘ కాలిక సమస్యలపై సమ్మెకు దిగిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తమ నిరసనలో భాగంగా బుధవారం కురుపాం బిక్షాటనతో ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా దీక్ష శిబిరం నుంచి మెయిన్ రోడ్డు వరకు దుకాణాలు, ఇళ్ళకు వెళ్లి బిక్షాటనచేస్తూ నిరసనలు చేపట్టారు . ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకులు సరళకుమారి ,సరోజ మాట్లా డుతూ దశాబ్దాలుగా గ్రామ స్థాయిలో అనేక సేవలు చేయించుకుని ప్రభుత్వాలు సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తమసమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేసే వరకు పోరాటం కొనసాగుతోందని తెలిపారు.

24న లక్ష్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఈనెల 24న ఎస్.కోటలో గల చైతన్య జూనియర్ కళాశాలలో వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు లక్ష్య ఫౌండేషన్ నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు బుధవారం మాట్లాడుతూ ఎస్.కోట, ఎల్.కోట, వేపాడ, కొత్తవలస, గంట్యాడ, జామి మండలాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 8, 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు లక్ష్య ఫౌండేషన్ నిర్వాహకులు "మానవ సంబంధాలపై సోషల్ మీడియా మొబైల్ ప్రభావం" అనే అంశం మీద వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో ప్రథమస్థానం పొందిన వారికి 5000 రూపాయలు, ద్వితీయ స్థానం పొందిన వారికి 3000 రూపాయలు, తృతీయ స్థానం పొందిన వారికి ?2000, చతుర్థ స్థానం పొందిన వారికి 1500, ఐదో స్థానంలో నిలిచిన వారికి వెయ్యి రూపాయలు 6 నుండి 10 స్థానాలు పొందిన వారికి చెరో రూ.500 చొప్పున బహుమతిగా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదల చుకున్నవారు గూగుల్ ఫారం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు మాత్రమే పోటీలకు అనుమతించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కావున 8,9,10 తరగతులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎస్ కోట, ఎల్.కోట, వేపాడ, గంట్యాడ, జామి, కొత్తవలస తదితర మండలాలు చెందిన విద్యార్థులు 9704516747 నంబర్ ను సంప్రదించాలని వివరించారు.

అంగన్వాడీల సమస్యలు తక్షణమే పరిష్కరించండి

అంగన్వాడీల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: అంగన్వాడీల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడి బంగారునాయుడు, నాయకులు డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేస్తున్న 9వ రోజు నిరసన దీక్షా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగన్వాడీ టీచర్స్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడి బంగారునాయుడు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పూడి శ్రీనివాసరావు, నియోజకవర్గ కోఆర్డినేషన్ సభ్యులు హెచ్.నానాజి, మెంటాడ అప్పారావు, బండి అప్పారావు, ఎల్.కోట మండల కాంగ్రెస్ అధ్యక్షులు గురుమోహన్ రావు పాల్గొన్నారు.

ఎంపిపి స్కూల్‌ను ఎంఈఓ జే.త్రినాధరావు పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలంలో జనార్ధనవలస(చిన నందబలగ) ఎంపిపి స్కూల్‌ను బుధవారం ఎంఈఓ జే.త్రినాధరావు పరిశీలించారు. స్కూల్ అసెంబ్లీ ను, వర్క్ బుక్స్ కరెక్షన్‌ను తన సిబ్బందతో కలిసి పరిశీలించారు. విద్యార్థుల అకాడమిక్ ను, సిలబస్ ఎంత వరకు పూర్తి అయింది అని తనిఖీ చేశారు. డైరీస్ ను, టిఏఅర్ఎల్, టీఓఎఫ్ ఈఎల్, ఎల్ఏ డబ్ల్యు, ఎండి ఎం ఇంప్లిమెంటేషన్‌ను టాయిలెట్స్ ను తాగునీటి వసతులను పరిశీలించారు.

దీర్ఘకాలిక వ్యాధిగస్తులకు న్యూట్రీషన్ పంపిణీ

విశాలాంధ్ర-చీపురుపల్లి: ప్రభుత్వ ఆసుపత్రి అవరణంలో సహృదయ ఫౌండేషన్ (యుఎస్ఏ) ఆర్థిక సహాయంతో, ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు బిందు తాడివాక సహకారంతో, ఆశయ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో దీర్ఘకాలిక వ్యాదితో బాదపడుతున్న వారికి న్యూట్రీషన్ పంపిణీ చేసారు. బుధవారం 20 కుటుంబాలకు 780 విలువగల న్యూట్రీషన్ బెల్లం, గోధుంపిండి, శనగపలుకులు,చోడిపిండి, శనగలు పెసలు, సబ్బులు, ఆయిల్,కందిపప్పు, కొమ్ముశనగలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆసుపత్రి సూపర్ డెంట్ ఎంవి నాయుడు మాట్లాడుతూ కష్టాలో వున్న సాటి మనిషిని అదుకోవడం మానవ జన్మ వరంగా భావించాలని సహాయం చేసే గుణం ప్రతి ఒకరి లో వుండాలని అందరూ జాగ్రత్తగా వుండాలన్నారు. ఆశయ సంస్థ అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ అలాగే మనుషులలో మానవత్వాన్ని తీసుకురావడాని మా సంస్థ అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అలాగే మాకు సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు అన్ని ఇంకా సహకరింస్తే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది అన్ని అన్నారు. కార్యక్రమంలో ఐసీటీసీ శ్రీనివాసరావు కమ్యూనిటీ కేర్ సెంటర్ మేనేజర్ ఎం పద్మావతి. లక్ష్మణరావు, వ్యాధి గస్తులు పాల్గొన్నారు.

ఘనంగా కరణం శివరామకృష్ణ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు పార్టీ కార్యాలయంలో శివరామకృష్ణ కు పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు వచ్చి కేక్ కట్ చేసి ఆయనకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మధ్యాహ్నం భోగాపురం మండలం పోలిపల్లి లో జరుగు యువ గళం నవ శకం పాదయాత్ర సభా స్థలానికి సంఘీభావంగా మోటార్ సైకిల్స్ ఆటోలు టాటా సుమోలతో భారీ ర్యాలీగా పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు జాగ్రత్తలపై అవగాహన

విశాలాంధ్ర-బెలగాం: అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పార్వతీపురం ఎస్ఎఫ్ఓ పి. పైడిరాజు బుధవారం సౌందర్య థియేటర్ వెనుక కాలనీలో గల శ్రీకృష్ణా పబ్లిక్ స్కూల్లో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పార్వతీపురం అగ్నిమాపక కేంద్రం ఫైర్ ఆఫీసర్ పి. పైడిరాజు వివిధ రకములైన అగ్నిప్రమాద కారణాలు, సంభవించే వేళ తీసుకోవాల్సిన నివారణ చర్యలపై విద్యార్థులకు సిబ్బందికి అవగాహన కల్పించే విధంగా తన సిబ్బందితో ఫైర్ డెమో నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం. గణేష్ కుమార్, ఎల్ఎఫ్ జి. వాల్మీకి, ఫైర్ మేన్ లు జి. కిశోర్, అబ్దుల్ బాబా, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాడపల్లి నాగేశ్వరరావు గురుస్వామి భక్తులచే ఇరుముడి



విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం పట్టణం రాయగడ రోడ్డు శివారులో గల శ్రీ సూర్య పీఠంలో మండల దీక్ష పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వామి దీక్షాపరులైన వాడపల్లి నాగేశ్వరరావు గురుస్వామి భక్తులచే ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 2500 మందికి శ్రీ సూర్య పీఠం ముందు భాగాన గల సయోధ్య మైదానంలో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆస్థాన మంటపంలో ఇరుముడి కార్యక్రమం బాల భాస్కర ఋషి వాటికలో పూజా దీక్ష కార్యక్రమాలు నిర్వహించారు. అశేషశేముషీ నిధి బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి ఆశీస్సులతో వాడపల్లి నాగేశ్వరరావు గురుస్వామి, శ్రీనివాస గురుస్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. వై. సంతోష్ స్వామి, రాగోలు శ్రీనివాసస్వామి దీక్ష వనరులు సమకూర్చగా అన్నదాన కార్యక్రమం స్వాము లందరూ సమిష్టిగా నిర్వహించారు. అనంతరం శబరిమలేశుని దర్శనానికి యాత్రగా బయలుదేరారు.

వెలవెలబోతున్న అంగన్‌వాడీ కేంద్రాలు

పిల్లలు రాకపోవడంతో ఖాళీగా ఉంటున్న సచివాలయ ఉద్యోగులు

విశాలాంధ్ర-జామి: నిన్నటి వరకు చిన్నారుల ఆటపాటలతో, సందడిగా ఉండే అంగన్‌వాడీ కేంద్రాలు నేడు వెలవెలబోతున్నాయి. తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీలు సమ్మెలోకి వెళ్ళడంతో ప్రభుత్వం ఈకేంద్రాల నిర్వహణ బాధ్యతలను సచివాలయ ఉద్యోగులకు అప్పగించింది. అయితే అంగన్‌వాడీ కార్యకర్త, ఆయాలు లేకపోవడంతో తమ పిల్లలను ఆడించేవారు ఉండరని భావించిన తల్లులు తమ పిల్లలను కేంద్రాలకు పంపించడంలేదు. దీంతో కేంద్రాల ఇన్‌చార్జిలుగా ఉన్న సచివాలయ ఉద్యోగులు కేంద్రాలలో ఖాళీగా ఉంటున్నారు. అలాగే వంటల నిమిత్తం ఏర్పాటు చేసిన డ్వాక్రా సభ్యులు ప్రతీ ఇంటికి వెళ్ళి పిల్లలను పంపించాలని కోరినా ఎవరూ స్పందించడం లేదని వాపోతున్నారు. దీంతో మధ్యాహ్నం వరకు సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు కాలయాపన చేసి కేంద్రానికి తాళాలు వేసుకుని వెళ్ళిపోతున్నారు. మరోవైపు ఐసిడిఎస్ సూపర్ వైజర్ సునీత అన్ని కేంద్రాలను తనిఖీ చేస్తున్నారు. స్టాక్ రిజిస్టార్‌ను మెయింటైన్ చేయాలని సచివాలయ ఉద్యోగికి సూచించారు. పిల్లల తల్లులకు న్యూట్రిషన్ ఫుడ్ కిట్‌లు మంజూరయ్యాయని, వాటిని ఈనెల 22న తల్లులకు పంపిణీ చేస్తామని తెలిపారు. పిల్లల తల్లులు ఆలోచన చేయాలని, వారి పిల్లలకు అన్ని విదాలా రక్షణగా ఉండి మంచి భోజనాన్ని అందజేస్తామని ఆమ సూచిస్తున్నారు.

ఫొటోరైటప్: జామి-4

బొబ్బిలివలసలో పంచగవ్య తయారీ

విశాలాంధ్ర-పాచిపెంట: అన్ని పంటలలో రెండుసార్లు పంచగవ్య పిచికారి చేస్తే 20% దిగుబడులు పెరిగినట్లుగా నిరూపణ అయిందని మార్కెట్లో దొరికే రసాయన అమైనో యాసిడ్స్, పెరుగుదల ఉత్ప్రేరకాల కంటే పంచగవ్య పనితీరు చాలా బాగుంటుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. బొబ్బిలి వలస గ్రామంలో మహిళ రైతు బుడిపిల్ల విజయమ్మ గత ఆరేళ్లుగా తన రెండు ఎకరాల జీడి మామిడి మరియు మామిడి తోటలకు పంచగవ్య వాడుతున్నారని అన్నారు. ఈ సంవత్సరం పత్తికి కూడా పంచగా పిచికారి చేయడం జరిగిందని పత్తిలో ప్రతి సంవత్సరం ఐదున్నర క్వింటాళ్లు పత్తి దిగుబడి వస్తే ఈ సంవత్సరం ఏడున్నర క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని అన్నారు. ఆరు సంవత్సరాల క్రితం పంచగవ్య పిచికారి చేయడానికి ముందుగా జీడి మామిడి దిగుబడి చాలా తక్కువ వచ్చిందని మొదటి సంవత్సరం పంచకవ్య పిచికారి చేసినప్పుడు ఆకులన్నీ రాలిపోయి మరలాకొత్తగా చిగురువచ్చిందని రెండేళ్ల నుండి దిగుబడి పెరుగుతూ వచ్చిందని ఆమె వివరించారు. మొదటి సంవత్సరంతో పోల్చుకుంటే ఆరేళ్ల తర్వాత ఇప్పుడు దిగుబడి మూడింతలు అయిందని తెలిపారు. అంతేకాక జీడి పిక్కలు కొయ్యడం కష్టంగా ఉండేదని పంచగవ్య పిచికారి తర్వాత జీడి పండు బాగా తయారవడం వల్ల పిక్కలు సులువుగా కిందకు రాలుతున్నాయని జీడిపిక్కల సేకరణ చాలా సులువుగా జరుగుతుందని తెలిపారు. తయారీవిధానం తయారీగురించి వ్యవసాయ అధికారి తిరుపతిరావు చుట్టుపక్కల రైతులకు వివరించారు.

ఏపీ సీఎస్ఎఫ్ఎల్‌వన్ సిఆర్పి విజయ్ పంచగవ్య తయారీని వివరిస్తూ ఐదు కేజీల ఆవు పేడలో 1/2 కేజీ నెయ్యి వేసి బాగా కలిపి ఐదు రోజుల ఉంచాలని ఆరవ రోజు అందులో రెండు లీటర్ల ఆవుపాలు రెండు లీటర్ల పెరుగు మూడు లీటర్ల ఆవు మూత్రం వేసి బాగా కలపాలని ఈ మిశ్రమంలో మూడు లీటర్ల తాటికల్లు లేదా జిలుక కళ్ళు లేదా కొబ్బరి నీళ్లు వేసి ఒక కేజీ బెల్లం ఒక డజన్ బాగా ముగ్గిన అరటి పండ్లు వేసి 15 రోజులు పాటు ఉదయం సాయంత్రం కలుపుతూ ఉంచాలని ఆ తర్వాత వడగట్టి 100 లీటర్ల నీటికి 3 నుండి 5 లీటర్ల పంచగవ్య కలిపి అన్ని పంటలపై పిచికారి చేసుకోవచ్చునని కాంచగవ్య పిచ్చి క్యారీ తో ఎన్నో ప్రయోజనాలు రైతుకు లభిస్తుందని వ్యవసాయ అధికారి తెలిపారు.ఇది 6 నెలల పాటు నిల్వ ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మోహన్ కృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

షిఫ్టింగ్ చార్జీలు లేకుండానే స్తంభాల మార్పిడి

విశాలాంధ్ర-మక్కువ : విద్యుత్ శాఖ చేపడుతున్న పనులు తీరు విమర్శలకు తావిస్తున్నాయి మండల కేంద్రంలోని స్థానిక పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు పాఠశాల ఆనుకొని ఉన్న విద్యుత్తు స్తంభాలు మార్చిన తీరు చూస్తే ఆర్ ఎం బి రోడ్డుకు సమీపానకు మార్చటం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. డ్యామేజ్డ్ పోల్స్ అని, విద్యుత్ తీగలు వదులుగా ఉన్నాయని దాని స్థానంలో కొత్త విద్యుత్తు తీగలు స్తంభాలు అమర్చాల్సి ఉన్నప్పటికీ అదే స్థానంలో వెయ్యాలన్న నిబంధనను పట్టించుకోకుండా వేరొక స్థానానికి మార్చి వేశారు. ఈ మార్పు వెనకాల పెద్ద మొత్తంలో అవినీతికి పాల్పడ్డారు అన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని అధికారులు అవినీతి కారణంగా వారి జేబులోకి వెళుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి దర్యాప్తు నిర్వహిం చాలని అవినీతి అధికారులపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది వివరణ. పాత స్తంభాలు తీసి కొత్త స్తంభాలు వేస్తున్నాం

బాడంగిలో అంగన్వాడీ కార్యకర్తలు నిరసన

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: బాడంగి మండల కేంద్రంలో గత అయిదు రోజులుగా అంగవాడి కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలి అని కోరుతూ నిరసన చేస్తున్న విష్యం తెలిసిందే. పోరాడుతం పోరాడుతాం, మేము అనుకునేది సాధించే వరకు పోరాడుతాం అని నిరసన తెలియజేస్తున్నారు. మంగళవారం బాడంగి కళ్యాణ మంటపం వద్ద జరిగిన సమ్మెకు బాడంగి మండలం అంగన్వాడీ కార్యకర్త యూనియన్ అధ్యక్షులు రమణమ్మ పాల్గొన్నారు.

బిక్షం ఎత్తుకునే పరిస్థితి దాపురించింది అంగన్వాడీలు

విశాలాంధ్ర-బెలగాం : అంగనవాడీ వర్కర్లు, హెల్పర్లు 9వ రోజు సమ్మెలో భాగంగా బుధవారం పార్వతీపురం పట్టణంలో అంగన్వాడీ సెక్టార్ లీడర్స్ టి. రాజేశ్వరి, బి.నీలవేణి, పార్వతి, ధర్మావతి, కె. రాజేశ్వరి, ఎస్. గౌరీమణి, ఎం. అలివేలు, ఎం. గౌరీ, బి. శాంతి, జ్యోతి, సునీత, జయలక్ష్మి, కల్పన ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, సిఐటియు పట్టణ నాయకులు బంకురు సూరిబాబు నాయకత్వంలో అంగన్వాడీలు షాప్ షాప్ కు వెళ్లి బిక్షాటన చేశారు. కనీస వేతన చట్టం అమలుచేయక, చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ చేసుకోలేక మేము బిక్షం ఎత్తుకునే పరిస్థితి దాపురించిందని మా సమస్యలు పరిష్కారం చేయాలని అంగన్వాడీలు అన్నారు. సమ్మెకు మద్దతుగా ఎఐసిసిటియు రాష్ట్ర నాయకులు డి. శ్రీనివాస రావు, పట్టణ నాయకులు అజ్జరాపు దామోదరరావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కన్వీనర్ పి. సంగం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సింహాచలం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

26 నుంచి సమ్మెలోకి మున్సిపల్ వర్కర్స్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మున్సిపల్ వర్కర్స్ సమస్యలు పరిష్క రించాలని పరిష్కలేంచలేని ఎడల ఈనెల 26నుండి సమ్మెలోకి వెళతామని పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు కి సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, వర్కర్స్ యూనియన్ నాయకులు చీపురుపల్లి సింహాచలం, పడాల గాంధీ,నాగవంశం మల్లేష్, తదితరులు సమ్మె వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ ముఖ్య మంత్రి హామీ మేరకు సమానపనికి సమాన వేతనం చెల్లించాలని,కనీస వేతన చట్టం రూ.26 వేలు ఇవ్వాలని,పట్టణ విస్తీర్ణం తగినట్లు కార్మికుల సంఖ్య పెంచాలని మొదలగు సమస్యలు పరిష్కరించాలని కోరారు.

మోపెడ్ కు వ్యాన్ ఢీకొని తండ్రి కూతురికి గాయాలు

విశాలాంధ్ర-బెలగాం : డిసిఎం వ్యాన్ టివిఎస్ మోపెడ్ ఢీకొని తండ్రి కూతురుకి గాయాలైన సంఘటన బుధవారం చేసుకుంది. వివరాల్లోకి వెళితే గరుగుబిల్లి మండలం గొల్లవానివలస గ్రామానికి చెందిన పడాల లక్ష్మణ తన టివిఎస్ మోపెడ్ పై అదే మండలం రాయివలస గ్రామం హాస్టల్లో చదువుతున్న తన కూతురు కళ్యాణిని తీసుకుని వస్తుండగా ఎర్రన్న గుడి దాటిన తర్వాత నీలగిరి తోట సమీపంలో వెనక నుండి వస్తున్న డిసిఎం వ్యాన్ బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో తండ్రి కూతురకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 వాహనం ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. గరుగుబిల్లి మండల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమ్మెలోకి దిగిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

తానే ఆన్‌లైన్ విదులు నిర్వహిస్తున్న ఎంఇవో-2 గంగరాజు

విశాలాంధ్ర-జామి: తమ డిమాండ్ లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతున్నా ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెలోకి దిగారు. ముందుగా ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చిన మేరకు ఈనెల 18నుంచి పెన్‌డౌన్ చేపట్టగా, తాజాగా బుధవారం నుంచి విదులకు రాకుండా సమ్మెలోకి వెళ్ళారు. దీంతో మండల విద్యాశాఖ కార్యాలయంలో కంప్యూటర్ ఆన్‌లైన్ విధులకు సిబ్బంది లేకపోవడంతో ఎంఇవోలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బుధవారం పని పెండింగ్‌లో ఉండడంతోపాటు అత్యవసరం కావడంతో ఎంఇవో-2 కె. గంగరాజు తానే కంప్యూటర్ ఆపరేటర్ అవతారం ఎత్తి ఆన్‌లైన్ పనులు చేపట్టారు. ప్రస్తుతం విద్యాశాఖ కార్యాలయంలో ఆన్‌లైన్ పనులుల అధికంగా ఉన్నాయి. ఉద్యోగులు రాకపోతే మరింత ఇబ్బందికి గురవుతామని ఎంఇవోలు ఆవేదన చెందుతున్నారు.

తూరు మామిడి గ్రామానికి చెందిన యాసర్ల చరణ్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ సెలక్షన్ ఎంపిక

విశాలాంధ్ర-మక్కువ : మండలంలోతురు మామిడి గ్రామపంచాయతీలో చెందిన యాసర్ల చరణ్ ఈ21 నుండి జార?ండ్ లో జరగనున్న సబ్ జూనియర్ నెట్ బాల్ ఛాంపియన్ షిప్ కు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి హాజరవుతున్న వారిలో తురుమామిడి గ్రామం మక్కువ మండలం కు చెందిన యాసర్ల.చరణ్ ప్రస్తుతం విజయవాడ నందు శ్రీ చైతన్య స్కూల్ లో 7వ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 18న జరిగిన రాష్ట్ర స్థాయి నెట్ బాల్ సెలక్షన్ ట్రైల్స్ నందు నెట్ బాల్ రాష్ట్ర కార్యదర్శి బూదోటి శివరాం గారిచే ఎంపిక కాబడ్డారు అని నెట్ బాల్ క్రీడా శిక్షకులు ఉర్లాపు శ్రీనివాస్ తెలియచేసారు.

ఐసీడీఎస్ కేంద్రాలను సందర్శించిన ఎంపిడిఓ, పిఓ, ఎంఈఓలు



విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పలు గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాలను మండల అధికారులు సందర్శన చేశారు. వైఎస్సార్ కి ట్స్ , స ం ప్ర ూ ర్ణ పోషకాహారం పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఐసీడీఎస్ కేంద్రాల సిబ్బంది సమ్మెలో ఉండటంతో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.కేంద్రాలు నడుస్తున్నాయని ఎంపిడిఓ ప్రసాద్, ఐసీడీఎస్ పిఓ సుగుణకుమారి, మండల విద్యాశాఖాధికారి సూరిదేముడు, సూపర్ వైజర్ పూర్ణిమ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బిఎల్ఎస్‌పై మెడికవర్ వైద్యుల అవగాహన

విశాలాంధ్ర-జామి: విద్యార్థులకు గుండెకు సంభందించిన గుండె నెప్పి వచ్చినప్పుడు తీసుకోవాల్సిన కనీస జాగ్రత్తలపై విజయనగరంలోని మెడికవర్ ఆసుపత్రి వైద్యులు అవగాహన కల్పించారు. మండలంలోని భీమసింగిలో ఉన్న శ్రీబాలాజీ డిగ్రీ కళాశాలలోని దాదాపు 120 మంది విద్యార్థులకు బుధవారం బిఎల్ఎస్ (బేసిక్ లైఫ్ సపోర్ట్) పై అవగాహన కల్పించారు. ఈశిక్షణా కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రికి చెందిన మత్తు వైద్య నిపుణులు డా. ఎన్‌జె.గణపతిరావు, డా. ఎ.సూర్య ప్రకాష్‌రెడ్డిలు పుల వైద్య చికిత్సలను విద్యార్థులకు నేర్పించారు. సకాలంలో ఈప్రథమచికిత్స చేయడంలో రోగులు ప్రాణహానినుంచి తప్పించుకుంటారని వివరించారు. ఈకార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఎంసి మెంబర్ కె.బాలమురళీ, కళాశాల కరస్పాండెంట్ కొత్తలి సూర్యారావు, ఏవో రమణమూర్తి, ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, సురేష్, పార్వతీశం తదితరులు పాల్గొన్నారు.

వంటా వార్పుతో అంగన్‌వాడీల నిరసన



విశాలాంధ్ర-జామి: గత9 రోజులుగా సమ్మెచేస్తున్న అంగన్ వాడీలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్నారు. రోజూ ఒక వినూత్నంగా తమ నిరసన తెలియజేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం తహ శీల్దార్ కార్యాలయం ఎదుట తమ శిబిరంలో వంటా వార్పు నిర్వహించారు. అందరూ కలిసి వంటలు వండి అక్కడే భోజనాలు చేసారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు తమ అందోళన ఆగదని అంగన్‌వాడీ చెబుతున్నారు.

ప్లాస్టిక్-ఫ్రీ క్యాంపస్ గా సీతం ఇంజనీరింగ్ కళాశాల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా ప్లాస్టిక్-ఫ్రీ క్యాంపస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా పర్యావరణ సవాళ్లను పరిష్కరించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేసింది.డిస్ట్రిక్ట్ ఎకో ఎన్.డి.జి 2023లో భాగంగా సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ప్లాస్టిక్-ఫ్రీ క్యాంపస్ ను అమలుచేసింది . ఇది ఎన్.డి.జి ద్వారా ప్రారంభించబడింది. డిసెంబరు 6 నుంచి వివిధ స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన ను వీడియో ప్రచారం ప్రారంభించింది. సభ్యులు పాలీథిలీన్ బ్యాగ్ల చరిత్రను అధ్యయనం చేసి ప్రత్యామ్నాయ పరిహారాలను సూచించడానికి వీడియోలను తయారు చేసారు. ఈ అద్భుత వీడియోలు అవగాహన పెంచ దానికి ప్రభావంశాలను అధికం చేయడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ప్రచారం చేయబడ్డాయి. పర్యావరణ అభివృద్ధిని మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్ లను విస్తృతంగా ఉపయోగించడానికి విద్యా ర్థులు, అధ్యాపకుల నుంచి సానుకూల స్పందన లభించింది. ఈ సందర్భంగా సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే తరాలకు మంచి భవిష్యత్తును సృష్టిం చేందుకు సుస్థిర అభివృద్ధి ఒక నిబద్ధత అని పునరుద్ఘాటించారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత మాత్రమే కాదు, నైతిక బాధ్యత కూడా అని అలాగే విద్యార్థులలో ఆరోగ్య కరమైన జీవన శైలిని ప్రోత్సహించడానికి కళాశాల ద్వారా ఇది అద్భుతమైన చొరవ అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు బోధనేతం సిబ్బంది పాల్గొన్నారు.

బయోమెడికల్ ప్లాంట్ రావడం కుమ్మపల్లికి శుభసూచకం

... ప్లాంట్ ను ప్రారంభించిన మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ

విశాలాంధ్ర-వేపాడ: బయో మెడికల్ వేస్ట్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను ఈ ప్రాంతంలో ఏర్పాటుచేయడం శుభసూచకమని మాజీ ఎంపీ బొత్సఝాన్సీ అన్నారు. మండలంలోని కుమ్మపల్లి పంచాయతీలో ఏర్పాటుచేసిన ఈ ప్లాంట్ ను ఆమె బుధవారం ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుతో కలసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేశారు. అలాగే స్విచ్ ఆన్ చేసి ప్లాంట్ ను రన్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ మాట్లాడుతూ పంచాయితీ తీర్మానంతో పాటు ప్రజామోదం, ప్రభుత్వ అనుమతులు పొందిన ఈ ప్లాంట్ ద్వారా వచ్చే ఆదాయంతో గ్రామాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ ఆశీస్సులతో స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కృషితో ఎన్నో అవాంతరాలను ఎదుర్కున్న ఈ ప్లాంట్ యాజమాన్యం సహృదయంతో కుమ్మపల్లి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ ప్లాంట్ వల్ల పోల్యూషన్ ఏర్పడి ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతుందన్న అపోహలు ప్రజలు వీడాలన్నారు. ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పించే ఇటువంటి ప్లాంట్ లు మరికొన్ని వస్తే ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. ప్లాంట్ యాజమాన్యం స్థానికులకు వీలైనంత వరకూ ఉద్యోగావకాశాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పోషన్ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు, డీసీసీబీ ఛైర్మన్ వేచలపు వెంకట చినరాము నాయుడు, జెడ్పీటీసీ సభ్యులు ఎస్ అప్పారావు, పంచాయతీరాజ్ జోనల్ ఇంఛార్జి మేరపల సత్యనారాయణ, ఏఎంసి చైర్ పర్సన్ మూకల కస్తూరి, ఉత్తరాంధ్ర జిల్లాల మాలమహానాడు అధ్యక్షుడు గొల్ల ఈశ్వరరావు, సర్పంచులు బోజంకి రామునాయుడు, తూర్పాటి రామకృష్ణ, వైసీపీ నాయకులు గోకేడ సత్యంనాయుడు, పచ్చికూర అప్పల నాయుడు, గోకేడ శ్రీను, నౌడు శ్రీను, మాజీ ఎంపీపీ భర్త దోగ్గ శ్రీను, కంది పల్లి పెద నాయుడు, కోళ్ల పరిశ్రమ త్రినాథ, పలు మండలాలు, గ్రామాలకు చెందిన నాయకులు, ప్లాంట్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలి

విశాలాంధ్ర - బెలగాం : విద్యాశాఖ పరిధిలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న 18 విభాగాల కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధ వారం నుండి జరుగుతున్న రాష్ట్ర వ్యాప్త సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లాలో మొదటి రోజు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సర్వ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ జెఎసి ఆధ్వర్యంలో బుధవారం నిరసన ధర్నా చేపట్టారు, అంతకుముందు పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు ఎ.పోలి నాయుడు, కె.భారతి, బివి రమణ, బి.ఈశ్వరరావు, తదితరులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని గత ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన నేటి ముఖ్య మంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, మినిమం టైం స్కేల్, గ్రాడ్యుటి, పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని వివిధ విభాగా లలో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు పెంచినప్పటికీ సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగులకు జీతాలు పెంచకపోవడం సమంజసం కాదన్నారు. సుప్రీంకోర్టు సూచన ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సర్వ శిక్ష ఉద్యోగులకు వేతనాలు నెల మొదటి తేదీన చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో విశిష్ట ప్రతిభ కనబరుస్తున్న ఈ విభాగంలో ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరైన విధానం కాదని అన్నారు. నిర్దిష్ట కాలం ప్రాతిపదికన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, మెడికల్ లీవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ చేసే వరకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్స్ తో ఇప్పటికే అనేక దశలలో ఆందోళన చేపట్టామని అయినప్పటికీ ప్రభుత్వంలో స్పందన లేని నేపథ్యంలోనే ప్రభుత్వానికి ఉద్యోగుల గోడు తెలియజేయడం కోసం రాష్ట్రవ్యాప్త సమ్మెను చేపట్టామని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి కార్యా లయంలోని సిబ్బంది కెజిబివిలో పనిచేస్తున్న వివిధ విభాగాల సిబ్బంది, స్కూల్లో పనిచేస్తున్న సిబ్బంది సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్రస్థాయి జెఎసి నాయకత్వంతో చర్చలు జరిపి సమ్మెను విరమించే విధంగా చర్యలు చేపట్టాలని, లేని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు సిహెచ్ భాను ప్రకాష్, ఎ.దివాకర్, జి.రమేష్, వై. గౌరమ్మ,, సిఐటియు నాయకులు వై.మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

యువగళం - నవశకం
కార్యక్రమానికి తరలివెళ్ళిన నేతలు

విశాలాంధ్ర పార్వతీపురం/ సీతానగరం/ బలిజిపేట : టీడీపి జాతీయ కార్యదర్శి లోకేష్ పాదయాత్ర ముగింపు సభ యువగళం- నవశకం సభకు నియోజక వర్గం నుంచి 250వాహనాలతో తరలి వెళ్తున్నట్లు పార్వతీపురం టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు తెలిపారు.యువగళం ముగింపు సందర్భంగా బుధవారం నాడు మూడు మండలాల పరిధిలోని టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున కలిసికట్టుగా వెళ్తున్నట్లు తెలిపారు. ఉత్సాహంతో, ఉత్తేజంగా టీడీపి శ్రేణులు వెళ్లారు.టీడీపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్, జనసేన అధ్యక్షుడు పవణ్ కళ్యాణ్, సినీనటుడు నందమూరి, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు బాలకృష్ణలతోపాటు రాష్ట్ర స్థాయి టీడీపీ నాయకులంతా హాజరు కానున్నారని తెలిపారు. ఐదు లక్షలమంది టీడీపీ, జనసేనపార్టీల కుటుంబ సభ్యులు హాజరు కానున్నారని తెలిపారు. ఎన్నికల శంఖారావం పూరించడం జరుగుతుందని, పదేళ్ల తరువాత మొదటిసారి టీడీపీ- జనసేన అధినేతలసభ విజయవంతం కావడం ఖాయమని, రెండు పార్టీల సమన్వయంతో టీడీపీ విజయం తథ్యమని తెలిపారు. రానున్న సాదారణ ఎన్నికలలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సీఎం కావడం ఖాయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి,టీడీపీ నాయకులు గుంట్రెడ్డ , మజ్జి వెంకటేష్, బోను దేవీ చంద్రమౌళి, గొరజాన చంద్రమౌళి, గొట్టాపు వెంకట నాయుడు, బార్నాల సీతారాం, పోల సత్య నారాయణ, కొల్లి తిరుపతిరావు, రౌతు వేణు గోపాల్, పెంకి వేణునాయుడు, బాబ్జి పాల్గొన్నారు

విదేశీ విద్యా దీవెన పంపిణీ

విశాలాంధ్ర - పార్వతీపురం : జగనన్న విదేశీ విద్యా దీవెన, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకాల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో దీనిని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ హాజరయ్యారు. గరుగుబిల్లి మండలం ఉద్దవోలు గ్రామానికి చెందిన గంటేడ సత్యసాయి జగనన్న విదేశీ విద్యా దీవెనకు ఎంపికయ్యారు. సత్య సాయి జిఆర్ఇలో 340 మార్కులకు 319 మార్కులు, ఐఇఎల్టిఎస్ పరీక్షలో 9 పాయింట్ల 7 పాయింట్లు సాధించి పర్డ్యూ విశ్వవిద్యాలయంలో ఎంఎస్ మెకానికల్ ఇంజినీరింగ్ లో సీటు సంపాదించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యా దీవెన క్రింద రూ. 9,65,540 సహాయం అందించడం జరిగింది. ఈ సహాయాన్ని విద్యార్థి తండ్రి శ్రీరాములు నాయుడుకు అందజేయడం జరిగింది. జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకాలలో భాగంగా బెలగాంకు చెందిన ఆమిటి హరీష్, వీరఘట్టం మండలం హుస్సేన్ పురం గ్రామానికి చెందిన తాడెల కార్తీక్ పొందారు. ఇద్దరు సివిల్ సర్వీసెస్ ప్రాథమిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహకంగా పొందారు. ఈ కార్యక్రమంలో సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కల్పనాకుమారి, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎండి గయాజుద్దీన్, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి కె. శ్రీనివాసరావు, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్వాసకోశ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం : డాక్టర్ మోనిషా

విశాలాంధ్ర - బొబ్బిలి : శ్వాసకోశ సంబంధిత వ్యాది ఆస్తమా (ఉబ్బసం) పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగు జాగర్తలు తీసుకుంటే ఆ వ్యాధి నుండి రక్షణ పొందవచ్చని ప్రముఖ శ్వాసకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ మోనిషా ఎండి పల్మానాలిజిస్ట్ తెలియ చేశారు. బుధవారం బొబ్బిలి రోటరీ క్లబ్ మరియు క్వీన్స్ ఎన్నారై హాస్పిటల్ వారి సంయుక్త నిర్వ హణలో ఉచిత ఆస్తమా పరీక్షలు మరియు అవగాహన కార్యక్రమాన్ని రోటరీ అధ్యక్షులు జె సి రాజు, ఎన్నారై సీఈఓ శ్రీనివాసన్ నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రముఖ స్త్రీ మరియు ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ వి రాంకుమార్ ప్రారంభించారు. అనంతరం ఈ వైద్య శిబిరానికి ముఖ్య అధితిగా హాజరైన డాక్టర్ మనీషా మాట్లాడుతూ ఆస్తమా ఒక తీవ్రమైన శ్వాసకోస వ్యాదని ఇది దీర్ఘకాలంగా మనిషికి ఊపిరి అందకుండా చేస్తుందని అన్నారు.ఈ వ్యాధి పిల్లల్లోనూ పెద్దవారిలోను కనిపిస్తుందని అన్నారు. ఈ వ్యాధిని ముందుగానే గుర్తిస్తే చికిత్స చేయటం సులభమని అన్నారు. శ్వాసలో ఇబ్బంది రావటం, ఆయాసం, విపరీతమైన దగ్గుతో బాధపడటం,ఉదయం, రాత్రివేళల్లో దగ్గుతీవ్రత పెరగటం మొదలైన లక్షణాలు ఉంటే వైద్యుని సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. ఆస్తమా వ్యాధి ఉన్నవారు ఆహార విషయంలో తగు జాగర్తలు తీసుకుంటే ఈ వ్యాదివాలా కలిగే సమస్య తీవ్రతను కొంత వరకు తగ్గించవచ్చని అన్నారు. అనంతరం ఈ వ్యాధితో బాధపడుతూ వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా పరీక్షించి, పరీక్షలు నివహించి తగు సూచనలు అందించారు ఈ నేపథ్యంలో డాక్టర్ రామ్ కుమార్ డాక్టర్ మోనిషా లను రోటరీ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు రామ కృష్ణ, కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పసుపు మయమైన పోలిపిల్లి
ఉత్సాహంగా పాల్గొన్న
టీడీపీ, జనసేన కార్యకర్తలు

విశాలాంధ్ర - భోగాపురం : కార్యకర్తల నినాదాల హోరు నడుమ నవశకం సభావేదికపైకి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ రాకతో టిడిపి-జనసేన కార్యకర్తల కేరింతలుబాణాసంచా మోతలు, నినాదాలతో నవశకం ప్రాంగణం మారుమోగింది.చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పై జనసేన-టిడిపి కార్యకర్తలు, అభిమానులు పూలవర్షం కురిపించారు. యువగళం-నవశకం దేశ రాజకీయాల్లో కీలక ఘట్టం కానుంది. కుప్పంలో మొదలైన యువగళానికి అన్ని జిల్లాల్లోని ప్రజలు బ్రహ్మరథం పట్టి విజయవంతం చేశారు.మరో 100 రోజుల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వాన్ని చూడబోతున్నాం..రాష్ట్రానికి పట్టిన శని వదలించుకోబోతున్నాం. రైతులు రారాజులు కాబోతున్నారు. నిరుద్యోగులు ఉద్యోగాల్లోకి వెళ్లబోతున్నారు. వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధిలోకి రాబోతున్నారు.మహిళలు ధైర్యంగా రోడ్లపై తిరగే స్వేచ్ఛ, భద్రత రాబోతోంది. 2019 ఎన్నికల్లో వచ్చిన ఎన్నికల ఫలితాలను చూసి టీడీపీ పని అయిపోయిందను కున్న వాళ్లంతా ఈ సభను తమ కళ్లతో చూడాలి.తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్న పిల్లి ఎన్ని కుట్రలు పన్నినా మనం భయపడాల్సిన అవసరం లేదు. టీడీపీ-జనసేన పార్టీలను ప్రజలు ఆశీర్వదించాలని కోరుకుతున్నా అని అన్నారు.

యువగళం-నవశకం రాష్ట్ర ప్రజానీకంలో నూతనోత్తేజాన్ని తెచ్చింది.పోలిపల్లి సభతో సైకో సర్కారుకు అంతిమ ఘడియలు ఆరంభ మయ్యాయి. యువగళం కేవలం పాదయాత్రే కాదు...అవినీతిపరుల గుండెల్లో రైళు పరిగెత్తించిన జైత్రయాత్ర.జగన్ అరాచకపాలనతో 5కోట్ల ప్రజల ఆశలు, ఆశయాలను ఆవిరిచేశాడు. ప్రజలకు భరోసానిస్తూ ముందుకు కదిలిన దమ్మున్న నాయకుడు నారా లోకేష్. నా ఎస్సీలు, నా బీసీలు, నా ఎస్టీలు, నా మైనారిటీలు అంటున్న జగన్ ఆయా వర్గాలకు ఏం చేశాడో చెప్పగలడా?బీసీలకు పెట్టిన కార్పొరేషన్లలో చైర్ పర్సన్లు కూర్చునేందుకు కనీసం కుర్చీలు కూడా ఇవ్వలేదు...కార్పొరేషన్లను నిర్వీర్యం చేశాడని విమర్శించారు.

పివిటిజి గ్రామాలకు విద్యుత్ కల్పనకు సర్వే

విశాలాంధ్ర - బెలగాం : తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఇపిడిసిఎల్) సంచాలకులు (ఆపరేషన్) బి.రమేష్ బుధవారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను కలెక్టర్ కార్యా లయంలో మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. పర్టిక్యులర్లి వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్ (పివిటిజి) గిరిజన ఆవాసాలకు విద్యుత్ కల్పనకు సర్వే నిర్వహిస్తున్నట్లు రమేష్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. విద్యుద్దీకరణ దాదాపుగా పూర్తయ్యిందని, ఇంకా విద్యుదీకరణ లేకుండా గ్రామాలు ఉంటే వాటికి పనులు చేపట్టుటకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా పార్వతీపురంలో పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజినీర్ ఎం. లక్ష్మణరావు, కార్యనిర్వాహక ఇంజినీర్ డి. ఫణి కిరణ్ కుమార్, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ కె. వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

విదేశీ విద్యా దీవెన పంపిణీ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జగనన్న విదేశీ విద్యా దీవెన, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకాల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో దీనిని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ హాజరయ్యారు.

వంట వార్పుతో అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర - గజపతినగరం : సమస్యల పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు నల్ల చీరలు ధరించి వంటావార్పు చేస్తూ నిరసన తెలిపారు బుధవారం సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షురాలు వి లక్ష్మి ఆధ్వర్యంలో కార్యకర్తలు గజపతినగరం జాతీయ రహదారి ప్రక్కన వంటావార్పు కార్యక్రమం చేపట్టారు ప్రభుత్వం ఎన్ని రకాలుగా బెదిరించిన బెదరం అన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం సుభాషిని పి జ్యోతి పాల్గొన్నారు.

నేడు క్రిస్మస్ హై టీ

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ హై టీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం సాయంత్రం 6 గంటలకు స్థానిక లయన్స్ కల్యాణ మండపంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ముఖ్య అతిధిగా విచ్చేస్తారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు అందరూ ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని ఆ ప్రకటనలో తెలిపారు.

నీలకంఠపురం పిహెచ్సిలో
నాలుగు కెజిలబరువుతో శిశువు జననం

విశాలాంధ్ర - కురుపాం : మండలంలోని నీలకంఠపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో నాలుగు కెజి ల బరువు తో శిశువు కు జన్మనిచ్చింది గిరిజన మహిళా. బుధవారం వలసబల్లేరు సచివాలయం పరిదిలోని ఫీరంగూడకు చెందిన ఆరిక. స్వాతి (భర్త ఆనందరావు) పురిటి నొప్పులు తో నీలకంఠపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం కి వచ్చారు డా.కె.అమరకంతేశ్వర రెడ్డి సుఖ ప్రసవం సిబ్బంది విశేష ,లలిత ల తో చేశారు. ఎఎన్ఎం మల్లేశ్వరి వ్యాక్సిన్ వేశారు. తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నట్లు డాక్టర్ అమర్ రెడ్డి తెలిపారు.

రెండు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని జాకేరు, సింగ రాయి గ్రామాల్లో బుధ వారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఆయా గ్రామాల సర్పంచులు బుద్ధ చిన్నమ్మలు, నిరుజోగి వెంకటరావు, అరిగిపాలెం ఎంపిటిసి సభ్యుడు టీవీ రమణ తదితరులు పాల్గొని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచులిద్దరూ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగ పర్చుకోవా లన్నారు. ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్మి రైతులు మోసపోరాదన్నారు. ప్రభుత్వం సకాలంలో చెల్లింపులు జరుపుతుందని రైతులు అపోహలు పెట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల పెద్దలు బుద్ధ అప్పల నాయుడు, బుద్ధ కృష్ణ, దుల్ల అప్పన్న, కర్రి నరసింహ మూర్తి, వీఏఏలు కోమలత, దుర్గా భవానీ,టెక్నికల్ అసిస్టెంట్, టిపి ఆశా, డిఈఓ లావణ్య, హెల్పర్ సింహాద్రి నాయుడు పలువురు రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో
జిల్లా జట్టుకు తృతీయ స్థానం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : గత నెలలో చిత్తూరులో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ బాల బాలికల ఖో ఖో పోటీలలో జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించింది జట్టులో దాసన్నపేటకు చెందిన బార దిలీప్ అనే క్రీడాకారుడు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికైనాడు ఈ క్రీడాకారుడు గవర్న మెంట్ జూనియర్ కాలేజ్ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ జాతీయ పోటిలు రాయ పూర్‌లో ఈ నెల 21 నుండి 25 వరకు జరుగును అని ఖో ఖో సంగం ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె.గోపాల్ తెలిపారు దిలీప్ ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఖోఖో సంఘం అధ్యక్ష కార్యదర్శులు విజయ లక్ష్మి, సత్యనారాయణ, చిన్ననాయుడు హర్షం వ్యక్తం చేశారు.

నెలసరి సమయంలో బాలికలు పరిశుభ్రత పాటించాలి
ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ పద్మ కుమారి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : బాలికలు నెలసరి సమయంలో పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యమని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు, వెంకట పద్మ ఫౌండేషన్ కో-చైర్మన్ డాక్టర్ ఎం.పద్మ కుమారి తెలిపారు. వెంకట పద్మ ఫౌండేషన్, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, స్థానిక ఇన్ఫెరో పాఠశాలలో 6వ తరగతి నుండి 9 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినిలుకు, నెలసరి సమస్యలు, రక్తహీనత, పోషక ఆహారం పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు నెలసరి సమయంలో పరిశుభ్రత పాటించాలన్నారు. నెలసరి సమయాల్లో మార్పులు ఉన్న, వేరే సమస్యలు కనబడుతున్న తల్లికి వివరించి డాక్టర్ని సంప్రదించాలి అని తెలిపారు. మంచి పోషక ఆహారం సమయానికి తీసుకుంటూ, సరైన సమయానికి నిద్ర పోవాలి అని, మానసిక ఒత్తిడిలుకి దూరంగా ఉండాలన్నారు. జంక్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం చాలా ప్రమాదం అని తెలిపారు.రోజు వ్యాయామం చేయడం లాంటి మంచి నియమాలు వల్ల మెరుగైన ఆరోగ్యం తో పాటు అనారోగ్యం, రక్తహీనత లాంటి ప్రధాన సమస్యలు నుండి దూరం కావచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన పూర్తి కలిగి ఉండడం వల్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులు కి గాని, ఉపాధ్యాయులు కి కానీ తెలపాలన్నారు. మంచి స్నేహాలు చేస్తూ మంచి ఆలోచనలు కలిగి ఉండాలని. నెలసరి అనేది ప్రతి మహిళ లో సాధారణ ప్రక్రియ అని, దీని కోసం ఎటువంటి ఆందోళన చెందవల్సిన అవసరం లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవి మండ, వైస్ ప్రిన్సిపాల్ రాగ సుధ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పొల్గొన్నారు.

రసవత్తరంగా రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని మహిళా పార్కులో రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి నేతృత్వంలో నిన్నటి రోజున అంగరంగ వైభవంగా కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా పది జట్లు ఈ క్రీడా పోటీల్లో పాల్గొం టున్నాయి. ఈ రోజు కబడ్డీ పోటీలో మహిళలు హెూరాహెూరీగా తలపడుతున్నారు. ముందుగా క్రీడాకారులు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణిని పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడా ప్రాంగణంలో ప్రవేశించిన క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. చరిత్రలో తొలిసారి మహిళా కబడ్డీ పోటీలు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. మహిళా క్రీడాకారులు ఎంతో నైపుణ్యంతో క్రీడా స్ఫూర్తిని కనపరుస్తున్నారని కొనియాడారు. విజేతలకు రేపటి రోజున మొదటి బహుమతిగా 50 వేలు, రెండో బహుమతిగా 40 వేలు, మూడో బహుమతి గా 30 వేలు, నాలుగో బహుమతిగా 20 వేల రూపాయలతో పాటు, ట్రోఫీలను కూడా బహుకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్లకు కార్పొరేటర్లు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రూ. 1.9 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని 44,47 డివిజన్లలో కోటి 9 లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మేయర్ విజయలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ నగరంలో వివిధ ప్రాంతాలలో గుర్తించిన అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సూచనలు సలహాలతో శంకుస్థాపనలు చేస్తున్నా మన్నారు. పూర్తయిన కొన్ని అభివృద్ధి పనులను ప్రారంభోత్సవాలు జరుపుతున్నామన్నారు. వార్డు పర్యటనలో భాగంగా ప్రజల నుండి వచ్చిన సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. అలాగే ఈ మధ్య గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు అవసరమైన నిధులను కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేపడుతు న్నామన్నారు. 47వ డివిజన్ కార్పొరేటర్ పట్నాన పైడ్రాజు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి అవసరాలను తీరుస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అభినందనీయులని అన్నారు. రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, శాసన సభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామి మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కార్పొరేటర్ శైలాడి ఈశ్వరమ్మ, జోనల్ ఇన్చార్జిలు కొసర నారాయణ, దుబే పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలను పెంపునకు నిరసనగా ధర్నా

విశాలాంధ్ర - గజపతినగరం : వైయస్సార్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచిపోయి విద్యుత్ చార్జీలు పెంచి పేదవాడి నడ్డి విరిచారు అని గజపతినగరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు అన్నారు బుధవారం విద్యుత్ సబ్స్టేషన్ దగ్గర జాతీయ రహదారిపై నిరసన తెలియజేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు ఇకపై విద్యుత్ చార్జీలు పెంచమని ప్రజలకు హామీ ఇచ్చారు ఈ హామీలు మరిచిపోయి విద్యుత్ చార్జీలు పెంచారని ప్రజలే ఆ పార్టీకి బుద్ధి చెబుతారని అన్నారు ప్రజల ఓట్లతో గెలిచిన ప్రభుత్వం గెలిచాక విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలకు నష్టం చేశారు 100 200 బిల్లులు కట్టిన పేద ప్రజలు 500 1000 1500 వరకు పెంచారు మీటర్ రీడింగ్ లో ఎన్నో లోపాలు ఉన్నాయని ఏపీ ఈపీడీసీఎల్ విద్యుత్ బిల్లులు విపరీతంగా కలెక్షన్ చేస్తుందని ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ సరిది దుర్గాప్రసాద్ జిల్లా యువ మోర్చా అధ్యక్షులు నవీన్ కుమార్ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు గౌరీ జిల్లా సెక్రెటరీ మండపాక భారతి మండల పార్టీ అధ్యక్షులు అరిశెట్టి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

కృషీవిజ్ఞాన కేంద్రం సేవలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి
నైరా వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ శ్రీనివాస్

విశాలాంధ్ర - కురుపాం : ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మన్యం లోని రస్తాకుంటుబాయి లో క్రుషీవిజ్ఞాన కేంద్రం సేవలు ఆదివాసీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని నైరా వ్యవసాయ కళాశాల అసోసియేట్సడీన్. డాక్టర్. శ్రీనివాస్ కోరారు. బుధవారం క్రుషీ విజ్ఞాన కేంద్రను సంద ర్శించిన ఆయన మన్యంలో కెవికె ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను ప్రోగ్రాం అదికారి డాక్టర్. పాత్రోను అడిగి తెలుసుకున్నారు. ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వ్యవసాయ శాస్త్రవేత్తలు అందిస్తున్న సూచనలు, సలహాలు పాటిస్తూ తక్కువ ఖర్చుతో మేలురకం పంటలు పండించిఅధిక దిగుబడి పొందాలని సూచించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు కు కెవికె అనుసంధానం చేసిన రావెప్ ప్రోగ్రాం, రైతు భరోసా కేంద్ర సేవలును రైతులు సద్వినియోగం చేసుకునేలా మరింత చైతన్యం రైతులలో తీసుకుని రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ అనంత విహారి, నైరా కళాశాల ప్రొఫెసర్.డాక్టర్ జి.మోహన్ నాయుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. జ్యోతి బసు, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

తిరుమలలో ముగిసిన ఎమ్మెల్సీ రఘురాజు పాదయాత్ర

విశాలాంధ్ర - శృంగవరపుకోట : సి.ఎం. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని దృఢమైన సంకల్పంతో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేస్తున్న జయహో జగనన్న పాదయాత్ర 43వ రోజు బుధవారం తిరుమల కొండమీద ముగించారు. తిరుపతి పట్టణంలో గల కొణిజేటి రోశయ్య ఆర్యవైశ్య భవన్ (శ్రీవారి సన్నిధి) నుండి అలిపిరి వరకు 3 కి.మీలు, తదుపరి అలిపిరి నుండి తిరుమల కొండమీదకు 3550 మెట్లు మొత్తం 15 కి.మీలు కుటుంబ సభ్యులు, ఎస్.కోటకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సహా ఎమ్మెల్సీ రఘురాజు పాదయాత్ర చేశారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ తన వెంట బొడ్డవరలోని మా స్వగృహం నుండి తిరుమల కొండమీద వరకు 820 కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేసిన అభిమానులు, వార్డు సభ్యులు, ఎంపిటీసీలు, వైఎస్సార్సీపీ నాయకులు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఇక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99.95 శాతం ముఖ్యమంత్రి అమలు చేసి చూపించారన్నారు. మళ్లీ రెండోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే నా సంకల్పం నెరవేరాలని శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రార్థించనున్నట్టు ఎమ్మెల్సీ రఘురాజు వెల్లడించారు. ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి వైస్ ఎంపీపీ సుధారాజు, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషికుమారి, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.